## ఘనంగా శ్రీగోదాదేవి కల్యాణోత్సవ వేడుకలు



గోదాదేవి కల్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 14, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ యంనంపేట్ శ్రీ భూనీళ సమేత రంగనాయక స్వామి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ గోదాదేవి కల్యాణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం నిర్వహించిన భక్తుల అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ పి. వేమన రెడ్డి, కౌన్సిలర్లు నర్రీ ధనలక్ష్మికాశయ్య, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, నాయకులు బాలగోని రాజేశ్ గౌడ్, పి.శివకుమార్ గౌడ్, నర్రీ శ్రీశైలం, బొక్కా బుచ్చిరెడ్డి, అశోక్, చంద్రారెడ్డి, పలకూర వెంకటస్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## రాష్ట్ర స్థాయికి విద్యార్థిని ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నౌరిన్

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 14,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నౌరిన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయాయ ఉపాధ్యాయుడు లక్ష్మణచారి తెలిపారు. ఈ నెల 15, 18వ తేదిలలో జనగామ జిల్లాలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. 67వ ఎస్‌జిఎఫ్ అండర్ 14బాలికల విభాగంలో కబ్బాడికి ఏడవ తరగతి విద్యార్థి నౌరిన్ ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విల్సన్ సునిల్‌తో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

## ప్రగతి ప్రధాతకు భోగి పర్వదిన శుభాకాంక్షలు

### అన్న మీ అడుగుజాడల్లో నడుస్తా.. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి ఎమ్మెల్యే సంక్రాంతి శుభాకాక్షలు

**నదిగామ, జనవరి 14, ప్రభాతవార్త:** అనుక్షణం ప్రజల శ్రేయస్సుకోసం నియోజకవర్గం అభివృద్ధి కోసం పరితపించే ప్రగతి ప్రధాత మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి ఆదివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భోగి, మరక సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఆపదలో అన్నా అంటే నేనున్నా అని ధైర్యం భరోసం ఇస్తూ మనోధైర్యాన్ని నింపే మీ అడుగుజాడల్లోనే నడుస్తానని వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. పరమ పవిత్ర శ్రీ అనంత పద్మనాభస్వామి దేవాలయంలో ఇరువురు ఒకరినొకరు కలుసుకుని మరక సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పవిత్ర భోగి పర్వదినం భోగభాగ్యాలతో మకర సంక్రాంతి సిరి సంపదలతో కనుమ కనువిందుగా జరుపుకోవాలని వారు ప్రజలను కోరారు.

### లలిత సహస్రనామ పంచపదుల పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణలో పాల్గొన్న కవులు

**కొత్తూర్, జనవరి 14, ప్రభాతవార్త :** శ్రీలలిత సహస్ర_నామ పం చపద్దుల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన కవులు పాల్గొన్నారు. శనివారం చిక్కడపల్లిలో త్యాగరాయ గాన సభలో భవాని కృష్ణమూర్తి రచించిన లలితసహస్ర_నామ పంచపదుల పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ కవి అక్కి నరసింహులుగౌడ్ పాల్గొన్నారు. ఆయనకి ప్రముఖ ప్రొఫసర్, ఆధ్యాత్మికవేత్త అనంతలక్ష్మి, కాటేదర్ పాండురంగ విఠల్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఇలాంటి మహాతమైన సభలో తనను గుర్తించి ఆహ్వానించి తనకు సన్మానం చేయడం గర్వంగా భావిస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర పండితులు బాలసుబ్రహ్మణ్యం, సుమారు 30మంది కవులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘనంగా భోగి పండుగ సంబరాలు



**శామీర్‌పేట, జనవరి 14, ప్రభాతవార్త**

శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు భోగి పండుగ సంబరాలను ఘనంగ జరుపుకున్నారు. ఆదివారం శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ గ్రామాల్లోనూ ప్రజలు భోగి పండుగను పురస్కరించుకుని ప్రజలు భోగి పండుగను సాంప్రదాయ బద్ధంగ సంతోషంగ జరుపుకున్నారు. పలు చోట్ల కొందరు ఇళ్ల ముందు అలంకరించి ముగ్గులు వేసి పూలతో అలంకరణలు చేసి పాలు పొంగించటం జరిగింది. అదే విధంగ భోగి మంటలను వేసుకోవటం కూడ జరిగింది. ఇళ్ల ముందు సంక్రాంతి ముగ్గులను రంగులతో వేసి భోగి పండుగ సంబరాలను జరుపుకున్నారు. చిన్నారులు, పలువురు గాలి పతంగులను ఎగురవేసి సంతోషంగ భోగి రోజున గడిపారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోనూ భోగి పండుగను సాంప్రదాయబద్ధంగ జరునుకోవటం జరిగింది. ఇక సోమవారం మకర సంక్రాంతి పండుగను జరుపుకోనున్నారు. మంగళవారం రోజున కనుమ పండుగను జరుపుకోవటం జరుగుతుంది. ఇక గ్రామాల్లో భోగి,సంక్రాంతి, కనుమ పండుగల కోసం ముందుగానే ప్రజలు ఏర్పాట్లు చేసుకుని పండుగలను ఘనంగ జరుపుకోవటానికి ఏర్పాట్లు చేసుకోవటం జరిగింది.



పండుగ సందర్భంగా భోగి మంటలు వేసిన దృశ్యం

# మకర సంక్రాంతికి ప్రత్యేకత ఉంది

## ముగ్గులు, గంగిరెద్దులు, పతంగులతో సంబరాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 14, ప్రభాతవార్త**

మకర సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉంటుంది. మూడు రోజుల పాటు భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలు అంటూ ప్రజలు సాంప్రదాయ బద్దంగ జరుపుకోవటం ఆనవాయితీగ వస్తుంది. ఆదివారం భోగి పండుగను ప్రజలు జరుపుకున్నారు. సోమవారం మకర సంక్రాంతి పండుగ జరుగనుంది.మంగళవారం కనుమ పండుగ జరుగనుంది. ఇక సంక్రాంతి పండుగ అంటే సంక్రాంతి ముగ్గులు వేయటం గుర్తుకు వస్తాయి. అదే విధంగ ఇంటి ముందరకు వచ్చె గంగిరెద్దుల విన్యాసాలు ప్రజలకు సంతోషాన్ని అందిస్తాయి. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలతో చిన్నారులు, యువతీ,యువకులు, పలువురు పంతంగులను ఎగురవేయటం సాంప్రదాయ బద్దంగ వస్తుంది. హిందూ పండుగలలోనూ సంక్రాంతి పండుగ పెద్ద పండుగ కావటంతో ఈ పండుగ సంబరాలు జరుపుకోవటానికి ప్రత్యేకత కనిపిస్తుంది. సంక్రాంతి పండుగ కోసం ప్రభుత్వం ముందస్తుగానే సెలవులు ఇవ్వటంతో గ్రామాల ప్రజల్లో ఉత్సాహంతో పాటు పలు చోట్ల ఉంటున్నవారు కూడ స్వంత గ్రామాల ఇళ్లకు చేరుకుని సంబరాలను జరుపుకోవటం జరుగుతుంది. బాలికలు సంక్రాంతి ముగ్గులు రంగులతో వేసి అందరిని ఆకర్షింప జేయటం జరుగుతుంది. భోగి రోజున ఇళ్ల ముందు పాలు పొంగించటం కూడ ఆనవాయితీగా వస్తుంది. మకర సంక్రాంతి పండుగ రోజున మకర రాశిలోకి సూర్యభగవానుడు వస్తారని రైతాంగం అంత కూడ మకర సంక్రాంతి పండుగను హిందూ సాంప్ర దాయ పండుగను ఘనంగ జరుపుకోవటం జరుగుతుంది. సంక్రాంతి పండుగ రోజున గంగిరెద్దుల కోసం ప్రజలు ఎదురుచూడటం జరుగుతుంది. ఇంటికి వచ్చిన వాటిని పూజించటం జరుగుతుంది. అదే విధంగ యువత,పిల్లలు అంత కూడ పతంగులు ఎగురవేయటంలో ఆ ఆటలో నిమ గ్నం కావ టం జరుగుతుంది. అదే విధంగ సంక్రాంతి పండుగ రోజున పిండి వంటలకు, విందు భోజనాలతో ఘనంగ జరుపుకుంటారు. ఇక సంక్రాంతి పండుగ మరుసటి రోజున కనుమ పండుగను జరుపుకుంటారు. చాలా వరకు గ్రామాల్లో వనభోజనాలకు కుటుంబాలు అందరు కలిసి సామూహికంగ వనభోజనం చేయటానికి వెళ్లటం జరుగుతుంది. ఏది ఏమైనా సంక్రాంతి పండుగ సంబరాలను ప్రజలు ఘనంగ ఉత్సాహంగ జరుపు కోవటానికి ముందస్తుగ ఏర్పాట్లు చేసుకోవటం జరుగు తుంది. ఇక కొంత మంది మాత్రం పలువురు కోళ్ల పందాలు వీక్షించటానికి ఆంధ్రకు వెళ్లటం రెండు,మూడు రోజులు గడిపి రావటం జరుగుతుందని కూడ చెప్పవచ్చు. ఇప్పటికే కొందరు రాజకీయ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు,యువకులు ఆంధ్రలో జరిగే కార్యక్రమాలను వీక్షించటానికి బయలు దేరి వెళ్లటం కూడ జరిగింది. తెలంగాణ నుంచి ప్రత్యేకంగ సంక్రాంతి పండుగకు ఆంధ్రకు వెళ్లటానికి ప్రాధాన్యతను ఇస్తారని చెప్ప వచ్చు. ఏది ఏమైనా సంక్రాంతి పండుగను ప్రజలు తెలంగాణ, ఆంధ్రరాష్ట్రాల్లో ప్రజలు ఘనంగ జరుపుకోనున్నారు.



సంక్రాంతి ముగ్గుల దృశ్యం



గంగిరెద్దుల ఆటపాట దృశ్యం



పతంగులతో చిన్నారుల దృశ్యం

### సాంప్రదాయబద్ధంగా బోగి పండుగ

**ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త:** మండలంలో బోగి పండుగను ప్రజలు ఆదివారం సాంప్రదాయ బద్దంగా జరుపుకున్నారు. పండుగకు గ్రామాల్లో వాకిళ్లకు రంగ వల్లుల కళ సంతరించుకుంది. మహిళలు ఇళ్లలో పలు రకాల ధన్యాలు పట్టించి పండుగకు సాంప్రదాయమైన పిం డి వంటలు చేశారు. ఉదయం వాకిళ్లను ఆవు పేడతో చల్లి రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో ముస్తాబు చేశారు. సంక్రాంతి ముగ్గులు వేసి నవధన్యాలు, రేగు పళ్ల పోశారు. పలు గృహాల్లో బొమ్మలను పెట్టి చిన్నారుల తలపై బోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. గ్రామాల్లో గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు అంతగా కనిపించలేదు. ఆకాశంలో గాలిపటాల సందడి నెలకొంది. భవనాలపై నుంచి మైదానాల్లో పిల్లలు,యువకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ పతంగులను ఎగు రవేశారు. పతంగులు, రంగుల విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. ఘట్‌కేసర్, కొ ండాపూర్, ఎన్ ఎఫ్‌సినగర్, చౌదరిగూడ, వెంకటా ద్రిటౌన్‌షిప్, జోడిమెట్ల, ఎదులా బాద్, మర్రిపల్లిగూడ, ఘణాపూర్, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో బోగిపండుగను ఘనంగా జరుపు కున్నారు. సోమవారం సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. పండుగకు అవసరమైన అన్ని రకాల వస్తు, సామాగ్రిని కొనుగోలు చేస్తుండటంతో గత రెండు రోజులుగా ఘట్‌కేసర్ మార్కెట్ రద్దీగా మారింది. పండుగకు కళాశాల విద్యార్థులు సొంత ప్రాంతాలకు వెళ్లడంతో పట్టణంలో వసతిగృహాలు ఖాళీగా ఉండగా బేకరీలు, హోటళ్లు బోసిపోయాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉభయ గోదావరి, కొనసీమ జిల్లాల్లో జరిగే కోడిపందెలలో పాల్గొనేందుకు ఘట్‌కేసర్ మున్సిపల్, మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు వెళ్లారు.



ఘట్‌కేసర్‌లో పతంగులు, రంగుల విక్రయాల దృశ్యం

# శ్రీగోదాదేవి కళ్యాణం మహా అద్భుతం

### భోగి రోజన గోదాదేవి కళ్యాణం చూస్తే జీవితంలో అంతా శుభమే
### శ్రీగోదాదేవి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





శ్రీగోదాదేవి కళ్యాణంలో సతీసమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఘట్‌కేసర్ గీతామందిర్‌లో గోదాకళ్యాణం నిర హిస్తున్న దృశ్యం

**కొత్తూర్, జనవరి 14, ప్రభాతవార్త :** శ్రీగోదాదేవి కళ్యాణ వేడుకలు అపూర్వ వైబోగమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూర్ మండలంలోని పెంజర్లలో ఆదివారం మకరసంక్రాంతి బోగి పండుగ రోజు శ్రీఅనంత పద్మనాభ స్వామి ఆలయ కమిటీ చైర్మెన బెజవాడ అనితారెడ్డి ఆధ్వర్యంలో శ్రీగోదాదేవి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సతీసమేతంగా శ్రీగోదాదేవి కళ్యాణలో పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.... శ్రీగోదాదేవి కళ్యాణం చూసిన అవివాహితులకు కళ్యాణ యోగం, పైళ్లైన వారికి జీవితంలో సంతోషం తథ్యం అని మనవేదాలు చెప్తున్నాయన్నారు. ప్రతి వైష్ణవాలంయలోనూ బోగిరోజు గోదాదేవికి ఆ రంగనాథునితో వైభవంగా కళ్యాణం జరుపుతారు. పెళ్లి కాలేదని బాధపడుతున్న వారు కళ్యాణానికి ఆటంకాలు ఎదుర్కొంటున్న వారు భగవంతుడిపై మనసు లగ్నం చేసి గోదారంగనాథుల కళ్యాణం చూస్తే అంతా మంచే జరుగుతుందని వైవాహిక జీవితంలో కలతలు కూడా తొలగిపోతాయని పండితులు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, గోవర్ధన్‌గౌడ్, సిద్ధార్ధ రెడ్డి, మాజీ ఎంపీపీ వేణుగోపాల్‌గౌడ్, సీనియర్ నాయకురాలు నీలమ్మ, హాజీర్ రవికుమార్‌గుప్తా, అగ్గనూర్ బస్వం, అందే మోహన్, ఎర్రోళ్ల జగన్, ఎమ్మె సత్తయ్య, సయ్యద్ ఖదీర్, సింగారం దర్శన్, ఎంపీటీసీ చంద్రపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### బాలాజీ నగర్‌లోని గీతామందిర్‌లో..

**ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బాలా జీనగర్‌లోని గీతామందిర్‌లో శనివారం శ్రీగోదాకళ్యాణం ఘనంగా నిర్వహిం చారు. ఆదివారం బోగి పండుగ సందర్భంగా శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఉత్సవమూర్తులకు వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య కళ్యా ణం జరిపించారు. నన్నపనేని అంభాజీ, శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో గోదా కళ్యాణం జరిపించారు. భక్తుల గోవిందనామస్మరణ మధ్య స్వామి, అమ్మవారికి తలంబ్రాలు పోసి కళ్యాణం చేశారు. శ్రీసదానందయోగీశ్వరుల ఆధ్వర్యంలో శ్రీమద్భవద్గీతాభక్త సమాజం సభ్యులు గోదా కళ్యాణానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులు స్వామిని దర్శించుకోగా వారికి తీర్థ ప్రసాద వితరణ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ దంపతులు బోగి సందర్భంగా స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

### శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో..

**శామీర్‌పేట, జనవరి 14, ప్రభాతవార్త**

దేవరయాంజాల్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీగోదాదేవి కల్యాణమహోత్సవం ఆదివారం ఘనంగ జరిగింది. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్ శ్రీసీతారామచం ద్రస్వామి ఆలయంలో శ్రీగోదాదేవి కల్యాణోత్సవంను ఘనంగ నిర్వహించారు. మధుసూదన్ దంపతుల చేతుల మీదుగా గోదాదేవి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా ఘనంగ జరిగింది. భోగి పండుగను పురస్కరించుకుని శ్రీసీతారామచంద్రస్వామిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. ఆ తరువాత శ్రీగోదాదేవి కల్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి సీతారామచార్యులు, రామాలయం ధర్మకర్త బక్కొల్ల రాణి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి బీమిడి జైపాల్‌రెడ్డి, రామాలయం మాజీ చైర్మన్ పెండం లక్ష్మినారాయణ, మాజీ ధర్మకర్తలు పి.నర్సింహ్మారెడ్డి, ఎల్లంకి భారతమ్మ, స్థానికులు పి.యాదగిరి, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, భక్తులు, పాల్గొన్నారు.



దేవరయాంజాల్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణం జరిగిన దృశ్యం



ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి చీరలను అందజేస్తున్న నాయకులు

## రావల్‌కోల్‌లో ముగ్గులు, స్లో బైక్ రేసింగ్ పోటీలు

**మేడ్చల్, జనవరి 14, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నిర్వహించే ముగ్గులు, స్లో బైక్ రేసింగ్ పోటీలను ఆదివారం గ్రామంలో ప్రజా సంఘాల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా, జిఎంపిఎస్ చేపట్టిన ఈ కార్యక్రమానికి స్పందన లభించింది. కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతిగా ఎక్కాలదేవి కీర్తన, ద్వితీయ బహుమతి చుక్క రోజా, తృతీయ బహుమతి గుంటి కస్తూరి నిలువగా నాలుగు, ఐదవ స్థానంలో గోపన శిరీష, సుక్క భాగ్యలక్ష్మి గెలుపొందగా వీరికి పట్టుచీరలను బహుమతిగా అందజేశారు. అదే విదంగా స్లో బైక్ రేజింగ్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన రమేష్‌కు రూ. 2 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన నర్సాపురం మనోజ్‌కు రూ 1500లు, తృతీయ స్థానంలో నిలిచిన రాజు గౌడ్‌కు రూ 1 వెయ్యితో పాలు హెల్మెట్లను అందజేశారు. నాలుగో స్థానంలో నిలిచిన నవీన్‌కు హెల్మెట్‌ను అందజేశారు.వైస్ ఎంపిపి వెంకటేష్, ఐద్వారాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశలత, జిల్లా కార్యదర్శి వినోద, సిఐటియు మండల నాయకుడు నరేష్, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి ఎక్కాలదేవి కొమురయ్య, ఐద్వా నాయకురాలు రాజకు మారి, రాజమణి, భాషమ్మ, పూజ, నాయకులు రాహుల్ యాదవ్, యాదగిరి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**ధారూర్ జనవరి 2, (ప్రభాతవార్త) :** పేకాట రాయుళ్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసిన సంఘటన ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్సై ప్రశాంత్ వర్దన్ ధారూర్ ఎస్ఐ సంతోష్ కుమార్‌తో కలిసి దాడులు నిర్వహించారు. మండలానికి చెందిన షేక్ జంగీర్ ఎండి జాకీర్ మందపాటి కన్నయ్య ఓగులాపూర్ రవి సంగమేశ్వర్ పట్టబడ్డారు. వారి నుంచి 6,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మూడుచింతలపల్లిలో అన్నదానం

**శామీర్‌పేట, జనవరి 14, ప్రభాతవార్త** మూడుచింతపల్లి మండల కేంద్రంలో ఉన్న శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం వద్ద విశ్వకర్మ మండల అధ్యక్షులు కొల్తూర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆదివారం మూడుచింతలపల్లిలోని ఆ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఇందులో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధులు ఆలయానికి విచ్చేసి ఆర్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించి ఆ తరువాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ విశ్వకర్మ మండల అధ్యక్షులు బాలకృష్ణచారి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మహాగొప్పదన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు.

దీనికి వీరబ్రహ్మేంద్రస్వామి వారి అనుగ్రహం వల్లనే అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు శ్రీస్వామి వారి కరుణా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దీరిలో ఆయనతో పాటు శామీర్‌పేట ఉమ్మడి మండల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధులు ఓంప్రకాశ్, బాలకృష్ణ, మహేశ్, మహేందర్, చౌదరి, రవీందర్, లోహిత్, నితిన్‌రెడ్డి, తిరుపతి ప్రసాద్, ఆలయ వైస్‌ప్రసిడెంట్ ఎం.విష్ణుచారి, ప్రధాన కార్యదర్శి ఎం.జహంగీర్ చారి, ఎక్జిక్యూటీవ్ మెంబర్ యోగిచారి, భక్తులు పాల్గొన్నారు.



మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం జరిగిన దృశ్యం

# నగరంలో ఘనంగా భోగి పర్వదినం




కుటుంబ సభ్యులతో భోగి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, పీపుల్స్‌ప్లాజాలో కైట్ ఫెస్టివల్ లో పతంగి ఎగుర వేస్తున్న మాజీ మంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని

**కెపిహెచ్‌బి కాలనీ..** భోగి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కుటుంబ సభ్యులతో కలిసి భోగి వేడుకలలో పాల్గొని భోగి మంటలు వెలిగించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కార్పోరే టర్లకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషు లకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బంధు మిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య భోగి పండుగను జరుపుకోవాలని మనసారా కోరుకుం టున్నానని గాంధీ తెలియజేశారు. భోగి నాడు తెల్లవారు జామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ అని ఆవు పేడతో తయారైన పిడకలు, మామిడి రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారని అంతేకాకుండా ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారని అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి కొత్త మార్గం లోకి పయనించాలని దీని అర్థమని తెలియజేశారు.

**మన సంస్కృతి సంప్రదాయాలను చాటిచెప్పే పండుగలు గొప్పగా జరుపుకోవాలి: సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని**

**బేగంపేట..** మన సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పే పండుగలను గొప్పగా జరుపుకోవాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో తలసాని పతంగులను ఎగుర వేసి సందడి చేసారు.చిన్నారుల కు పతంగులను పంపిణీ చేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మనకు ఉన్నన్ని పండుగలు మరెవరికి లేవని చెప్పారు. ఈ పండుగలు మన సంస్కృతిని మరింత పెంపొందిస్తా యని అన్నారు.వివిధ రకాల వంటకాలు, గంగిరెద్దుల విన్యాసాలు,ప్రతి ఇంటి ముందు రంగు రంగుల రంగ వల్లులతో ఎంతో ఘనంగా సంక్రాంతి పండుగను జరుపు కుంటామని అన్నారు. చిన్నా,పెద్దా తేడా లేకుండా పతంగులను ఎగురవేసి సంక్రాంతి సంబురాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ప్రతి తల్లి దండ్రులు తమ పిల్లల కు పండుగల విశిష్టతను తెలియజెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్,అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్,శ్రీహరి,శైలేందర్, నాగులు, బాబూరావు, ఆనంద్‌పాటిల్, అరుణ్‌భట్, మహేందర్,ఆరీఫ్,సత్యనారాయణ పాల్గొన్నారు.

# పెరేడ్ మైదానంలో ఆకాశాన్ని అంటేలా పతంగుల పండుగ



స్వీట్ల మేళాలో.. కైట్ ఫెస్టివల్‌ను వీక్షిస్తున్న ఔత్సాహికులు



చేరుకున్న నిపుణులైన అంతర్జాతీయ కైట్ ప్లేయర్స్ 40మంది,వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 60మంది కైట్ ప్లేయర్లు ఆ వేడుకల్లో పాల్గొని వివిధ రకాలైన పతంగులను ఎగుర వేస్తుండటంతో వాటి విన్యాసాలను చూసి ఆనందించేందుకు ప్రజలు పరేడ్ మైదనానికి భారీగా తరలి వస్తున్నారు.రాత్రివేళ సైతం వీటిని ఎగుర వేస్తుండటం అవి ప్రత్యేకంగా కనిపిస్తుండటంతో సందర్శకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.దీనికి తోడు స్వీటు

**మొదటి పేజీ తరువాయి..**

పరేడ్ మైదానంలో జరుగుతున్న కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌కు నగర వాసులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కైట్ లవర్స్ తరలి రావడంతో పరేడ్ మైదానంలో సందడిగా మారింది.ఈ ఫెస్టివల్ చూసేందుకు వచ్చే వారికి అందరికీ ఉచితంగా ప్రవేశం కల్పిస్తుండటంతో బస్సులు,మెట్రో రైళ్లలో,వాహనాలలో కైట్ లవర్స్ ఇక్కడికి తరలి వస్తున్నారు.ఇది సోమవారం వరకు కొనసాగుతుండటంతో మరింత సంఖ్యలో నగర వాసులు తరలి వచ్చే అవకాశం ఉంది.అయితే అధికారులు ఇప్పటికే ఈ పరేడ్ మైదానానికి చేరుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెట్రో రైళ్లలో వచ్చే వారి కోసం సూచిక బోర్డులు ఏర్పాటు చేసారు.పార్కింగ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఇక్కడికి తరలి వస్తున్నారు.మూడు రోజుల్లో సుమారు 15లక్షల మంది ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇప్పటికే 16దేశాల నుంచి పరేడ్ మైదనానికి ఫెస్టివల్‌లో 400 రకాల మిఠాయిలు నోరూరిస్తున్నాయి. ఇంకో వైపు మూడు రోజుల పాటు ఇక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో కట్టిపడేస్తున్నాయి.కైట్ ప్లేయర్స్ కోసం ఇక్కడ ప్రత్యేకంగా శిబిరాలను ఏర్పాటు చేసారు.

**రెండవ రోజు...**

సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో రెండవ రోజు 26రాష్ట్రాలు మరియూ 10దేశాల నుంచి దాదాపు 400 స్టాల్స్,వివిధ రకాలైన 700 పైగా స్వీట్లు ఇక్కడ అందుబాటులో ఉంచారు. తెలంగాణాలో ఉంటున్న వివిధ వర్గాలకు చెందిన గృహిణులు తయారు చేసిన హోమ్‌మేడ్ స్వీట్లు అందుబాటులో ఉన్నాయి.ఆదివారం వరకు 6లక్షల మంది సందర్శకులు సందర్శించినట్లు నిర్వాహకులు తెలియజేసారు. అర్జెంటీనా, ఇటియోపియా, ఇరాన్,పాలస్తీనా,టర్కీ,ఖజికిస్తాన్,సాయంత్రం గం 6నుంచి గం 9ల వరకు ఏర్పాటు చేసిన విభిన్నమైన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో అలరిస్తున్నాయి.

## పుట్‌బోర్డుపై ప్రయాణిస్తున్న కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఉప్పల్, జనవరి 14 ప్రభాతవార్త : ఆర్టీసీ బస్సు పుట్ బోర్డు ప్రయాణిస్తూ ప్రమాదవ శాత్తు కింద పడి గురుత తెలియని వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ మధుసూధన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 10వ తేదిన ఉదయం 7.45 నిమిషాల సమయం లో ఉప్పల్‌రింగ్‌రోడ్డు నుంచి మెహిదిపట్నం వెళుతున్న ఆర్టీసీ బస్సులో గుర్తు తెలియని వ్యక్తి ఎక్కాడు. రాజ్యలక్ష్మి సినిమా దియేటర్ వద్ద యుటర్న్ తీసుకుంటుండగా కండక్టర్ పుట్‌బోర్డుపై ప్రయాణిస్తున్న గుర్తు తెలియని వ్యక్తిని టికెట్ తీసుకోమని కోరారు. దీంతో ఆయ వ్యక్తి టిక్కెట్ తీసుకునేందుకు ప్రయత్నిస్తూ బస్సు కింద నుంచి పడిపోయినట్లు తెలిపారు. ఆర్టీసి డ్రైవర్ ఎ.శ్రీనివాస్ వెంటనే అతనిని అంబులెన్స్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అతనిని గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు ఉప్పల్ పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతం కోసం పూజలు



బడంగ్‌పేట్ కాశీబుగ్గలో పూజలు చేసి 1116 కొబ్బరికాయలు కొట్టిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 14 ప్రభాతవార్త: ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ రెండవ విడతగా చేపట్టిన భారత్ జోడో న్యాయయాత్ర విజయవంతం కావాలని తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆమె భోగి పండుగ రోజు ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్‌లోనున్న చారిత్రక కాశీబుగ్గ దేవాలయంలో పార్టీ నాయకులతో కలిసి శివునికి ప్రత్యేక పూజలు చేసి రాహుల్ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ 1116 కొబ్బరి కాయలు కొట్టారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, గజ్జెల రాంచందర్, పార్టీ సీనియర్ నాయకులు గట్టు మహిపాల్, నవారు మల్లారెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, పెద్దబావి బాబు సుదర్శన్‌రెడ్డి, కొవ్వూరు రాకేష్, సామ భాస్కర్‌రెడ్డి, దాసరి కిరణ్ పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు, జంపన

## తిరుప్పావై ప్రత్యేక పూజలు

కంటోన్మెంట్, జనవరి 14 ప్రభాతవార్త : బోయిన్‌పల్లి న్యూసిటీ కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో 35 రోజులుగా తిరుప్పావై పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం లక్ష పుష్పార్చన కార్యాక్రాన్ని ఘనంగా నిర్వహించారు. మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌లు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. కంటోన్మెంట్ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు ఆకాంక్షించారు. ఈ కార్యాక్రమంలో ఆనంద్‌బాబు, సదా, రాజు, నారాయణ, బాలరాజ్, బొట్టకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్టలో గంగపుత్రం సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీలో పాల్గొన్న శిల్పా రామేశ్వర్ గౌడ్

అడ్డగుట్ట, జనవరి 14 ప్రభాతవార్త: అడ్డగుట్టలోని బోయబస్తీలో గంగపుత్ర సంఘం ఆదివారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కోడలు శిల్పా రామేశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, గంగపుత్ర సంఘం నేతలు పాల్గొన్నారు.

## గాలి పటాల పంపిణి



చిన్నారులకు గాలి పటాలను పంపిణి చేస్తున్న మురళిమోహన్‌సింగ్

అప్జల్‌గంజ్, జనవరి 14 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతియేటా మాదిరగానే ఈయేడు కూడా బాలవీర్ భక్త సమాజ్ ఆద్వర్యంలో చిన్నారులకు తెలంగాణ లింగ్విస్టిక్ మైనార్టీసెల్ యూత్ చైర్మన్ మురళీమోహన్‌అశోక్‌సింగ్ గాలిపటాలను అందచేశారు.

## మట్టి ప్రమీదలు పంపిణి



మట్టి ప్రమీదలు పంపిణి చేస్తున్న భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

అప్జల్‌గంజ్, జనవరి 14 ప్రభాతవార్త: అయోధ్యలో సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన అనంతరం దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు దీపాలు వెలుగించేందుకు గాను మహిళలకు మట్టి ప్రమీదలను పంపిణి చేస్తున్నట్లు తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మన్ రావుగుప్త తెలిపారు.ఆదివారం గౌలిగూడచమన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఈనెల 22వ తేదిన దీపాలను వెలిగించేందు ప్రజలకు భజరంగ్‌సేనా తరుపున మట్టి ప్రమీదలను అందచేశారు.ఈకార్యక్రమంలో మధుచౌదరి,వై.శ్రీనివాస్,ఎన్.కె.శర్మ,అరుణ్‌సింగ్, సంగేమేశ్వర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే మంచి సమాజంలో గుర్తింపు



కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్

చార్మినార్, జనవరి 14 ప్రభాతవార్త : విద్యార్థులు మంచి క్రమశిక్షణ,పట్టుదలతో చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ అన్నారు.పాతబస్తీ ఉర్దూమస్కాన్‌లో ఆదివారం జరిగిన హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ మొగల్‌పుర బ్రాంచ్ వార్షి కోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.పాఠశాల యాజమాన్యం ఎసిపి రుద్ర భాస్కర్‌ను శాలువ కప్పి సన్మానించారు.ఎసిపి రుద్ర భాస్కర్‌బాల, బాలికలకు మెమోంటోలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎండి మహ్మద్ సాధిక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అన్ని ఆలయాల్లో రామ భజనలు జరగాలి

**రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్**



గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్‌తో కలిసి దేవాలయాన్ని శుభ్రంచేస్తున్న ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా అన్ని పుణ్యక్షేత్రాలు, ఆలయాల్లో 'స్వచ్ఛత అభియాన్' కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి మోదీ పరిశుభ్రతకు పిలుపునిచ్చిన మేరకు ఆదివారం గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్‌లోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్‌తో కలిసి స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాలయాన్ని స్వయంగా శుభ్రపరిచారు. అనంతరం మీడియా ప్రతినిధులతో డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ లోకకళ్యాణార్థం ఉపవాస దీక్ష చేపట్టి 500 ఏళ్ళ హిందువుల కల సాకారానికి ప్రతీకగా అయోధ్యలో భవ్య రామమందిర అయోధ్య శ్రీరాముని విగ్రహప్రాణ ప్రతిష్టలో భాగస్వాములు కాబోతున్న కారణజన్ముడు ప్రధానమంత్రి మోదీ అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ జనవరి 22న దేశవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో రామభజనలు జరగాలని, అన్ని ఇళ్లల్లో దీపాలను వెలగించి, అయోధ్యా రాముడిని పూజించాని ప్రధాన మంత్రి పిలుపునిచ్చారని అన్నారు. రాములవారి నామంతో మారుమోగిపోవాలని డాక్టర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. రామ్ లల్లా ప్రాణప్రతి ష్ఠోత్సవం కోసం దేశప్రజలు ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారన్నారు. విగ్రహ ప్రాణప్రతిష్టలో కారణజన్ముడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉపవాస దీక్ష చేపట్టి భాగస్వాములు కాబోతున్నారన్నారు. ఈ కార్యక్రమం లో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రమేశ్‌రామ్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నసాయిచంద్, సీనియర్ నేతలు శ్రీకాంత్, నేతలు చిన్న, ఆకుల సురేందర్, స్వామిరెడ్డి, మహమూద్, సురేశ్, నర్సింహా, ఆనంద్‌రావు, సంతోష్, తేజా, మంగమ్మ, సంయుక్త రాణి, కవి, స్వరూప, జయ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో సినీనటుడు శోభన్‌బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి**



సినీనటుడు శోభన్ బాబు జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, జనవరి 14 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో సినీనటుడు శోభన్‌బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శోభన్ బాబు సేవాసమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పద్మారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్మెస్సార్ వర్మ, సమితి చైర్మన్ తమ్మలి రామ కృష్ణ ఆద్వర్యంలో తార్నాకలో శోభన్ బాబు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి శోభన్ బాబు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. సేవా సమిఇతి చైర్మన్ తుమ్మలి రామకృష్ణ మాట్లాడుతూ శోభన్ బాబు విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నెల21న రవీంద్రభారతిలో శోభన్ బాబు జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరు కానున్నారని చెప్పారు.అనంతరం ప్రజలకు స్వీట్లు, పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో శోభన్ బాబు సేవా సమితి కన్వీనర్ సాయి కమారాజు, అభిమా నులు ఆర్కేపురం శ్రీను, అశోక్, గంగాధర్, ప్రసాద్, జగన్, కాజీపేట శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, ప్రేమలత, జ్యోతి, అన్నపూర్ణ, సుజాత, రమాదేవి పలువురు పాల్గొన్నారు.

## వృద్దురాలికి అరుదైన శ్రస్త చికిత్స

అప్జల్‌గంజ్, జనవరి 14 ప్రభాతవార్త: శ్వాస సమస్యతో భాదపడుతూ ప్రాణా పాయస్దితిలో ఓ ఆసుపత్రికి వచ్చిన ఓ వృద్దురాలికి వైద్యులు ఆరుదైన శ్రస్త చికిత్స చేసి ఆమె ప్రాణాలను కాపాడారు.ఆసుపత్రిలో అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో చీఫ్ కార్డియాథోరిసిక్,హార్ట్ లంగ్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్ కె.వి.రాజశేఖర్ వివరాలను వెల్లడించారు.ఇటీవల రంగు సుబ్బమ్మ(65)చాతి నొప్పి,శ్వాస తీసుకోవడం కష్టతరంగా కావడంతో ఆమె కుటుంబ సభ్యులు స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించడంతో అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి పెద్దాస్పత్రికి వెళ్లాలని సూచించారు.దీంతో ఇటీవల ఆసుపత్రికి రాగా సుబ్బమ్మకు శస్త్రచికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడమని తెలిపారు.దాదాపు శ్రమించి శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడమన్నారు.వైద్య పరి భాషలో ఈ శస్త్ర చికిత్సను వాల్వ్ స్పేరింగ్ ఆమోమెటి క్,రూట్ రీప్లేస్‌మెంట్(డేవిడ్ ప్రొజిసర్ అంటారని ఆయన తెలిపారు.ఎస్.స్వామి,సన్నీ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ హుమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా మాదాసు బాలకృష్ణ




నియామకపు పత్రాన్ని అందుకుంటున్న మాదాసు బాలకృష్ణ

నాచారం, జనవరి 14 ప్రభాతవార్త: యూనివర్సల్ హుమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా మాదాసు బాలకృష్ణను నియమితులయ్యారు. ఈ మేరకు యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ నేషనల్ వర్కింగ్ ప్రసిడెంట్ ఆరుట్ల అంజి రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి వాడె రామకృష్ణారెడ్డి,జాతీయ కోషాధికారి బైకెన్ కృష్ణ నియామకపు పత్రాన్ని బాలకృష్ణకు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు అధ్యక్షులుగా నియమించడానికి కృషి చేసిన యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు చెప్పారు.

## రెయిన్బో హోంలో సంక్రాంతి వేడుకలు



కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఎస్.పి.క్రాంతికుమార్,ఎస్.శైలజ దంపతులు

చార్మినార్, జనవరి 14 ప్రభాతవార్త : పాతబస్తీ ఫలక్‌నుమాలోని రెయిన్బో హోం అనాధ బాలికల నిలయంలో ఆదివారం సంక్రాంతి వేడుకలు రిగాయి.పాతబస్తీకి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎస్.పి.క్రాంతి కుమార్,ఎస్,శైలజ దంపతులు కలిసి బాలికలకు గాలి పటాలు, నువ్వులు పట్టీలు, బెల్లం పట్టీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్.ప్రణీత,రితేష్ శ్రీ వాత్సవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అయోధ్య అంక్షింతలు పంపిణీ చేసిన కార్పొరేటర్



కంటోన్మెంట్, జనవరి 14 ప్రభాతవార్త : ఈస్ట్ మారేడ్‌పల్లిలోని పలు అపార్ట్‌మెంట్‌లలో అయోధ్య అంక్షింతలను మోండా కార్పొరేటర్ కొంతం దీపిక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంక్షింతల ప్రధాన్యతను వారికి వివరించారు. ఈ కార్యాక్రమంలో ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ బృందం పాల్గొన్నారు.

## భవానీ పంచపదుల మణిహారం సంపుటి ఆవిష్కరణ

హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: డాక్టర్ భవానీ కృష్ణమూర్తి రచించిన లలితాసహస్రం- భవానీ పంచపదులు మణిహారం సంపుటి' ఆవిష్కరణ సభ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో కాలేజ్ ఆఫ్ కేపీ అస్ట్రాలజీ నిర్వహణలో జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యఅతిథిగా ఆధ్యాత్మికవక్త డాక్టర్ అనంతలక్ష్మి హాజరై సంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. లలితాదేవి సహస్రనామాలు రూపాలు ఉన్నాయన్నారు. భవానీ తన పంచపదుల స్తోత్ర మణిహారంలో అమ్మవారి నామాలా విశిష్టతను వివరించారని, ప్రతి వారు ఇంటిలోని దేవుడి మందిరంలో ఈ సంపుటిని ఉంచుకుని నిత్యపారాయణం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్తలు నిట్టల కిరణ్మయి, పాండురంగ విఠల్, బాలసుబ్రహ్మణ్యం శర్మ తదితరులు పాల్గొనగా సుధ కొలచల అధ్యక్షత వహించారు. డాక్టర్ రాధా కుసుమ నిర్వహణలో తొలుత కవి సమ్మేళనం, అనంతరం కవిసత్కారం జరిగింది.

## అంబేద్కర్ కళాశాలలో 'జాతీయ యువజన దినోత్సవ వేడుకలు'

చిక్కడపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: 'జాతీయ నిర్మాణంలో యువత పాత్ర' అంశంపై వ్యాసరచన, ఉపన్యాస, వక్తృత్వ పోటీలను బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని లిటరరీ, సాంస్కృతిక క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివేకానందుని స్ఫూర్తితో జరిగిన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులఉ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పరిశీలకులుగా ఉండి విద్యార్థుల ఆసక్తిని ప్రోత్సహించారు.

## చైనామాంజ అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

సైదాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: నిషేదిత చైనామాంజాను అమ్ముతున్న వ్యక్తిపై కాంచన్‌బాగ్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం..హాఫీజ్‌బాబానగర్ ఓమర్ కాలనీకి చెందిన మహ్మద్ సమీర్(23) నిషేదిత చైనా మాంజాను అమ్ముతున్న విషయం తెలుసుకున్న పోలీసులు అతడి నుంచి చైనా మాంజాను, చర్కాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



రాముడి అక్షింతలతో ముడిమ్యాల గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

## అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

**చేవెళ్ల, జనవరి 15 ప్రభాతవార్త :** అయోధ్య రాముడి పూజిత అక్షింతలను చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో శ్రీరామ మందిర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరామ మందిర అంక్షితల జన జాగరణ కార్యక్రమం శ్రీరామ నామంతో భక్తిశ్రద్ధలతో భజన కీర్తలతో పాడుకుంటూ కోదండ రామాలయం నుండి గ్రామంలో ప్రతి గడపగడపకు పంపిణీ చేశారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా తర్వాత ఇంట్లో దీపాలు వెలిగించి, అక్షింతలను దేవుని వద్ద ఉంచి, కుటుంబ సభ్యులపై చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలమ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అవర్లీ బెస్ట్ టీచర్స్ యొక్క సమస్యలను పరిష్కరించాలి



ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసిన అవర్లీ బెస్ట్ టీచర్స్

**చేవెళ్ల, జనవరి 14 ప్రభాతవార్త :** అవర్లీ బెస్ట్ టీచర్స్ యొక్క సమస్యలను పరిష్కరించాలని చేవెళ్ల మోడల్ స్కూల్, కళాశాల అవర్లీ బెస్ట్ టీచర్స్ శ్రీనివాస్ గౌడ్, రమేష్, శివకుమార్‌లు ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిశారు. ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్లో పనిచేస్తున్న 1241 మంది అవర్లీ బెస్ట్ టీచర్స్‌గా పనిచేస్తున్న వారి యొక్క సమస్యలను కోదండరామ్‌కు వివరించారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అదేవిధంగా 12 నెలల జీతాలను చెల్లించాలని, ఆటో రెన్యువల్ ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.42వేల వేతనం అందించాలని కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అవర్లీ బెస్ట్ టీచర్స్ తరపున వినతి పత్రం అందించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం అయ్యే విదంగా చూస్తానని ప్రొఫెసర్ కోదండరామ్ హామీ ఇచ్చారని తెలిపారు.

## అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

**జైశ్రీరామ్ నామస్మరణతో మారు మోగిన మేకగూడ**



మేకగూడలో అయోధ్య నుంచి తెచ్చిన రాములవారి అక్షింతలను పంచేందుకు తీసుకెళ్తున్న గ్రామస్తులు

**నదిగామ, జనవరి 14, ప్రభాతవార్త:** అయోధ్య రామయ్య విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్ హిందూ దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో నదిగామ మండలం మేకగూడలో ఆదివారం అయోధ్య నుంచి తెచ్చిన రాముల వారి అక్షింతలను గ్రామంలో ఇంటింటికి తిరిగి పంచారు. ఈ సందర్భంగా నోముల పద్మారెడ్డి మాట్లాడుతూ లోక కల్యాణం కోసం అవతరించిన శ్రీరాముని ఆశీసులతో ప్రజలందరికీ సకల శుభాలు చేకూరాలని అయన భగవంతుడిని వేడుకున్నారు. ఈ అక్షింతల పంపిణీలో షాపురం కృష్ణ బండారి రాజు ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ యాదవ్, కురువ పర్వతాలు కమ్మరి వెంకటేష్ తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లపోచమ్మ బోనాలు

**చేవెళ్ల, జనవరి 14 ప్రభాతవార్త :** చేవెళ్లలో నల్లపోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో నల్లపోచమ్మ బోనాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో అంగరంగవైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు ఇంటినుంచి బోనాలను తీసుకుని ఊరేగింపుగా పోతురాజుల విన్యాసాలు, ఆటాపాలతో అమ్మవారికి బోనాలను సమర్పించారు. అమ్మవారికి ఒడి బియ్యాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 16న శ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి జాతర

**శామీర్‌పేట, జనవరి 14, ప్రభాతవార్త** ఈ నెల 16వ తేదీన శ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి జాతర జరుగనున్నందున అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. మజీద్‌పూర్-ఘణపూర్ గ్రామాల మధ్య గల శ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి జాతర ప్రతి ఏటా మకర సంక్రాంతి పండుగ మరుసటి రోజు కనుమ పండుగ రోజున జరుగనున్న సంగతి తెలిసిందే. శ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానం దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారు ఈ జాతరను ఘనంగ నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేశారు. శామీర్‌పేట-మేడ్చల్ మండలాల సరిహద్దు ప్రాంతంలో శ్రీక్షేత్రగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం ఉంది. అయితే దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారు మేడ్చల్ మండలం ఘణపూర్ గ్రామం తరపున అధికారికంగ జాతర మహోత్సవాన్ని నిర్వహించటం జరుగుతూ వస్తుంది. అయితే శామీర్‌పేట, మేడ్చల్ మండలాల్లోని వివిధ గ్రామాల ప్రజలు శ్రీశ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి జాతర రోజున వేలాదిగ తరలివచ్చి శ్రీస్వామి వారిని దర్శించుకోవటం జరుగుతుంది. 16న మంగళవారం శ్రీవేంకటేశ్వరస్వామి జాతర జరుగనున్నందున ఆ రెండు మండలాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకోనున్నారు.

## అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

**మాడ్గుల, జనవరి 14, ప్రభాతవార్త:** అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణి కార్యక్రమం మాడ్గుల మండల అందుగుల గ్రామలో సర్పంచ్ విజయలక్ష్మి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జై శ్రీరాం నినాధాలతో ర్యాలీలు, కలశ శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో రమేష్, వెంకటేష్, రాజగోపాల్, పెంటయ్య తదితరులున్నారు.





సర్దార్‌పాపన్నగౌడ్‌కు నివాళులు అర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

## సర్దార్‌పాపన్నగౌడ్‌కు గౌడ నాయకులు నివాళులు

**కౌండిన్య గౌడ సంక్షేమ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ**

**ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం గౌడ సంఘం నాయకులు సర్దార్‌పాపన్నగౌడ్‌కు 40వ వారం నివాళులు అర్పించారు. సార చిన్న శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ఎంపిటిసి సభ్యులు వేముల కేశవ నాధంగౌడ్ విచ్చేసి పాపన్నకు పూలమాళ వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, బండారి అంజనేయులుగౌడ్, నాయకులు లగ్గోని రమేశ్‌గౌడ్, అబ్బగోని నాగరాజుగౌడ్, బానగర్ సురేశ్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, ప్రదీప్‌గౌడ్, కిషోర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నంబియార్‌గౌడ్, కృష్ణప్రసాద్‌గౌడ్, మల్లేశంగౌడ్, సదాశివులుగౌడ్, శ్రావణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీల నివారణకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలి: సీఐ

**ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్భంగా ఊరెళ్లే వారు దొంగతనాల నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి అన్నారు. చోరీల నివారణకు గాను ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రచారం ఆటోకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తిప్పుతున్నామని ఆయన తెలిపారు.. సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో బంగారు, వెండి అభరణాలు, నగదును బ్యాంకుల్లోని లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు. ఇంటికి సెంట్రల్ లాక్‌సిస్టమ్ కల్గిన తాళాన్ని అమర్చుకోవాలని, ఊరికి వెళ్లే స్థానిక పోలీస్‌స్టేషన్ పట్రోలింగ్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని, కాలనీలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనాలకు పకడ్బందీగా లాక్ వేయడంతో పాటు చక్రాలకు కూడా తాళం వేయాలని, తిరిగి ఇంటికి వచ్చే వరకు ఇరుగుపొరుగు వారికి పోన్ చేసి వాకబు చేయాలన్నారు. ఊరుకు వెళ్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు చేయకూడదని, ఇంటి లోపల లైటు వేసి ఉంచాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే భద్రత ఉంటుందన్నారు. చెప్పులు తలుపు ముందు వదిలి వేయాలని, పాలప్యాకెట్, పేపర్ వేసేవాళ్లకు ముందుగానే చెప్పాలని లేకుంటే ఇంటి వద్ద వాటిని దొంగలు గమనించి చోరీకి ప్రయత్నించే ఆస్కారముందన్నారు. చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు ఆటోకు సూచిక బోర్డు ఏర్పాటు చేసి కాలనీల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయాల్లో రాచకొండ వాట్సప్ నంబర్ 8712662111 కు సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

**షాద్‌నగర్, జనవరి 14, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మినిస్టేడియంలో ప్రిమియం లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బ్యాటింగ్ చేయగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి బోలింగ్ చేసి మ్యాచ్‌లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చునని ఆయన అన్నారు. క్రీడలు ఆడటం వల్ల యువకులు శారీరకంగా, మానసింగా దృడంగా ఉంటారని ఆయన సూచించారు. పోటీల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకొని అందరు కలిసి కట్టుగా క్రీడాలు ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్‌గౌడ్, బస్వం, తిరుపతిరెడ్డి, బాబర్‌ఖాన్, అందె మోహన్, ఖదీర్, రవితేజ, నవీన్, సాయివంశీ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతల పంపిణీ

**షాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** శ్రీరామ జన్మభూమిలో భవ్య రామమం



అక్షింతలు పంపిణీ చేస్తున్న గ్రామస్థులు

దిరం నిర్మాణం భారతదేశ ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుందని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దైవాలగూడ గ్రామంలోని అయోధ్య నుంచి వచ్చిన అక్షిం తలను గ్రామంలో పంపిణీ చేశారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ.... జనవరి 22న బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేశంలో ప్రతి ఇంటికి అయోధ్య క్షేత్ర ట్రస్ట్ ద్వారా అక్షింతలు పంపిణీ చేస్తున్నారన్నారు. ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేస్తారన్నారు. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట తర్వాత అక్షింతలు తలపై వేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆల య పూజారి వేణు, గ్రామస్థులు జంగయ్య, రమేష్, జయరాం, తిరుపతి, సత్యనారాయణ, వినోద్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ మండల అధ్యక్షుడిగా పండ్ల సుభాష్ మాదిగ**

**బషీరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రకాశ్ మాదిగ అద్వర్యంలో ఆదివారం బషీరాబాద్ మండల కేంద్రంలోని ఎం.ఆర్.పి.ఎస్ కార్యాలయంలో నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ, ఉపాధ్యక్షుడు బి.కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై బషీరాబాద్ మండల కమిటీ ఎన్నిక చేశారు. ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ మండల కమిటీ అధ్యక్షుడుగా పండ్ల సుభాష్ మాదిగ, అధికార ప్రతినిధిగా కె.మంజునాథ మాదిగ, ఉపాధ్యక్షులుగా మునియప్ప మాదిగ, జి.శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా హెచ్.సంతోష్ మాదిగ, కార్యదర్శిగా నాగేష్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా ఘని మాదిగ, కార్యవర్గ సభ్యులుగా దత్తు మాదిగ, బసప్ప మాదిగ, జె.శ్రీనివాస్ మాదిగను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతి త్వరలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరుగబోతుంది అని గుర్తుచేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధిస్తేనే మాదిగ మరియు ఉపకులాల ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ సంక్షేమ పథకాల్లో అందరికీ సమాన అవకాశాలు వస్తాయని అన్నారు. భారత దేశానికి 1947లో స్వాతంత్ర్యం వస్తే మాదిగలకు మాత్రం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడిన దండోరా ఉద్యమం తర్వాతే మాదిగలకు, ఉపకులాలకు స్వేచ్ఛ, ధైర్యం వచ్చాయని అన్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ సంస్థాగతంగా నిర్మాణం చేయడానికి అందరూ కలిసి రావాలని కోరారు.



గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న సంఘం సభ్యులు, గ్రామస్థులు

## రామలింగేశ్వర పొదుపు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**షాద్‌నగర్, జనవరి 14, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం రామలింగేశ్వర పొదుపు సంఘం అధ్యక్షుడు కృష్ణాజీ ఆధ్వర్యంలో గ్రామంలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి లక్ష్మీరమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం గెలుపొందిన మహిళలకు నిర్వహకులు, గ్రామ పెద్దలు తదితరులు కలిసి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి శ్రీజ, రెండవ బహుమతి సంగీతలు దక్కిచుకున్నారు. అదేవిధంగా పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, కార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి, పాలక వర్గం సభ్యులు, గ్రామస్థులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బైంసా ఎంపిపి రజాక్‌కు ఎంపిపి వైఎస్ఆర్ అభినందన



బైంసా ఎంపిపిగా ఎన్నికైన అబ్దుల్‌రజాక్‌ను సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శణ్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త:** బిజెపి నుంచి బైంసా ఎంపిపిగా ఎన్నికైన అబ్దుల్‌రజాక్‌ను ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అభినందించారు. రాష్ట్రంలో అధికారమార్పు జరిగిన తర్వాత జరిగిన మొదటి స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లీం వర్గానికి చెందిన అబ్దుల్‌రజాక్ నిర్మల్ జిల్లా బైంసా ఎంపిపిపిగా ఎన్నిక కావడంతో ఆయన వెళ్లి శాలువాతో సన్మానించారు. రాష్ట్ర ఎంపిపిల ఫోరం అధ్యక్షులుగా ఉన్న సుదర శ్నన్‌రెడ్డి బైంసా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావును కలిసి ఆయన సమక్షంలో బైంసా ఎంపిపి రజాక్‌ను సత్కరించి అభినందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని, కాంగ్రెస్ సర్కారు రాజ్యాంగ బద్దంగా స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులను విడుదల చేసి అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలన్నారు. సబ్‌కాసాత్‌సబ్‌కావికాస్ అనే నినాదం కాదు మాపార్టీ విధానం అని బిజెపి పార్టీపై ప్రత్యర్థి పార్టీల విమర్శలు, అపోహలు మాత్రమే నిరుపిస్తూ బైంసాలో బిజెపి నుంచి రజాక్ ఎంపిపిగా ఎన్నిక కావడం శుభపరిమాణం అని పేర్కొన్నారు. బిజెపి నాయకులు సత్యనారాయణరెడ్డి, నరేశ్, అశోక్, వంశీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘట్‌కేసర్‌లో పోరుగర్జన కరపత్రం ఆవిష్కరణ



ఘట్‌కేసర్‌లో కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త:** పారిశుద్య కార్మికులను పర్మనెంట్ చేయాలని, డప్పు, చెప్పు వృత్తిదారులకు పింఛన్లు కల్పించాలని ఎంఆర్‌పిఎస్-టిఎస్ రాష్ట్ర కార్యానిర్వ హక అధ్యక్షులు మీసాల మల్లేశ్ మాదిగ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లోని ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో ఆదివారం పోరుగర్జన సభ కరపత్రాన్ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఫిబ్రవరి 24 వ తేదీన ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పోరుగర్జనసభ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈమేరకు శ్రీనివాస్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ మీసాల మల్లేశ్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. అన్ని కులాకు బీఆర్ఎస్ ప్రభుత్వం కుల, వృత్తిదారులకు న్యాయం చేసిన మాదిగ, ఉపకులాలకు మాత్రం ఏలాంటి ప్రయోజనం కల్గలేదని మల్లేశ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాలకు చెందిన డప్పు, చెప్పు వృత్తులకు పించన్, పారిశుద్య కార్మికును పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తు ఫిబ్రవరి 24న తలపెట్టిన పోరుగర్జన సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు బండారు రాందాస్, తోక బాలయ్య, గంగారం అంజయ్య, కప్పరగళ్ల మహిపాల్, ఇరిటం శ్రీనివాస్, బొడ్డు నర్సింగ్‌రావు, మొల్లురం ఎల్లేశ్, మన్నె నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు 43వ వారం జ్ఞానమాల..నివాళి



ఎదులాబాద్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్-అంకుశాపూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి 43వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. మర్రిపల్లిగూడ గ్రామ ముస్లీం సోదరులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళుల అర్పించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కమిటీ అధ్యక్షులు గుమ్మడి దుర్గేశత్, ఉపాధ్యక్షులు పడిగెం అంజనేయులు, కోశాధికారి బద్దం శంకర్, సలహాదారులు గుమ్మడి ధనంజీ, బద్దం శ్రీశైలం, శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు బద్దం నాగరాజు, కమిటీ సభ్యులు ఏడుకొండలు, మనోజ్, బద్దం సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**మాడ్గుల, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండగను పురస్కరించుకొని జ్ఞాన పథం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని సద్దపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లు అన్నారు. మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల వేదికగా ఈ ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఆర్కపల్లి గ్రామంలో పోటీల్లో మహిళలలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రయాంక రూ.10వేలు మొదటి బహుమతి, చైతన్య రూ.5వేలు రెండవ బహుమతి, మనీష రూ.3వేలు మూడవ బహుమతి గెలుచుకున్నారు. పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. కార్యక్రమంలో మాజి ఎంపిపి అన్నపాక జంగయ్య, మాజి సర్పంచ్ యాదయ్య, ఉపసర్పంచ్ రాములు, వార్డు సభ్యులు లక్ష్మమ్మ, నాయకులు దండు శ్రీనివాస్ గౌడ్‌అరవిండ్, రాములు, జంగయ్య, హైమావతి, హల్సన తదితరులున్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**బషీరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** నియమ నిష్టలతో 41 రోజుల అయ్యప్ప దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప భక్తులు ఆదివారం నాడు బషీరాబాద్ మండల పరిధిలోని ఎక్మాయి పదునెట్టంబడి శబరిమలకు బయలు దేరారు. ఎక్మాయి రామాలయంలో నారాయణ గురుస్వామి, అంబప్రసాద్ గురుస్వామి చేతుల మీద ఇరుముడి కట్టుకున్న స్వాములు శరణు ఘోషతో పురావీదుల గుండా బయలుదేరారు. శబరి బయలుదేరుతున్న అయ్యప్ప స్వాములకు గ్రామస్తులు పూలు జల్లి సాగనంపారు.



## కొత్తూర్‌లో ఘనంగా భోగి పండుగ సంబరాలు



భోగి మంటలు వేసిన ప్రజలు

**కొత్తూర్, జనవరి 14, ప్రభాతవార్త :** మూడు రోజుల పాటు జరిగే సం క్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా కొత్తూర్ పురపాలిక కేంద్రంలో తొలిరోజు బోగి వేడుకలను ప్రజలు కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్స హాలతో ఘనంగా జరుపుకున్నారు. కొత్తూర్ పురపాలికతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి బోగి పండుగ సంబురాలను ఆదివారం తెల్లవారుజామున బోగిమంటలతో ప్రారంభించి తెల్లవారు జామున లేచి బోగి మంటలు వేశారు. బోగి మంటల చుట్టూ ప్రజలు ఆటపాటలతో సందడి చేశారు. తదనంతరం తమ ఇళ్ల ముందు వాకిళ్లను రంగురంగుల ముగ్గులతో అలంకరించి ముంగిళ్లలో పాలను పొంగించి, చిన్న పిల్లల తలలపై బోగి పళ్లను పోశారు. పిల్లాపాపలు బంధుమిత్రులతో కలిసి రంగురంగుల గాలిపటాలను ఎగురవేస్తూ రకరకాల పిండి వం టలు రోజులను ఆస్వాదిస్తూ రోజంతా ప్రజలు ఆనందోత్స హాలతో గడుపుతూ బోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణం



ఘన్‌పూర్‌లోని క్షేత్రగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన గోదాదేవి కళ్యాణం

**మేడ్చల్, జనవరి 14, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్ శివారులో గల శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితుల మత్రోశ్చరణల మధ్య ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజబొల్లారం తండా సర్పంచ్ మాంగ్య నాయక్, ఎంపిటిసి సభ్యురాలు అంకిత రవి నాయక్, ఆలయ కమిటి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## మునీరాబాద్‌లో ముగ్గుల పోటీలు



మునీరాబాద్‌లో ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు రాగజ్యోతి

**మేడ్చల్, జనవరి 14, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు రాగజ్యోతి పరిశీలించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. సర్పంచ్ గణేష్, మాజీ ఎంపిపి విజయలక్ష్మీ, ఉప సర్పంచ్ నర్సింగ్ రావు, వార్డు సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**రెస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుసని శ్రీధర్‌రెడ్డి**



వాలీబాల్ క్రీడలను ప్రారంబిస్తున్న యువ నాయకుడు బొలుసని శ్రీధర్‌రెడ్డి

**కుల్కచర్ల; జనవరి 14 ;ప్రభాతవార్త;** క్రీడలతో శారీరక దారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి బొలుసని శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాటశాలలో లోకల్ టీమ్స్ చాంపియన్స్ వాలీబాల్ క్రీడలను ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్బంగా యువకులు స్నేహపూర్వక క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. కుల్కచర్ల మండలంలో అత్యదికమైన క్రీడాకారులు ఉన్నారని వారు తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని రాష్ట్ర జిల్లా స్థాయిలో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. తన బిజీ షెడ్యూల్‌ను వదిలి అడిగిన వెంబడే క్రీడల ప్రారంబోత్సవానికి విచ్చేసిన ఆయనను క్రీడాకారులు గ్రామ యువకులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం యువ క్రీడాకారులకు జెర్సీలను అందించారు. కోచ్ శావుకు సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ఆటలపై పిల్లలకు మక్కువ నైపుణ్యం ఉన్నా పేదరికం కారణంగా సొంత జెర్సీలు కొనలేని క్రీడాకారులకు జెర్సీలు అందించడం క్రీడల పట్ల ఆయన కనబరుస్తున్న శ్రద్ద అర్ధమవుతుందని రాబోవు రోజుల్లో క్రీడాకారులు ఉన్నత స్థానంలో ఉండి గర్వపడేలా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చెలిమిల్ల ఆనందం, కదుమూరి రాంరెడ్డి, రాణా ప్రతాప్ యువజన సంఘం నాయకులు మాలె చెన్నయ్య, పల్లె వెంకట్‌రాములు, పగిడాల నర్సిములు, క్రీడాకారులు లొడ్డ నర్సిములు, పర్సపురం విజయ్, పగిడాల బాల్‌చందర్, లొడ్డ బాలయ్య, ఉమ్మర్, ఫకృద్దీన్, చంటి, బైరం అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శ్రీధర్‌రెడ్డి

## క్రీడల్లో గెలుపోటములు సహజం

**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు**

**జహీరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో కొనసాగిన కిజర్ యాప్పై గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కి ముఖ్య అతిథిగా తన్నీరు హరీష్‌రావు హాజరై ప్రసంగించారు. అంతర్జాతీయ స్థాయిని మరిపించేలా జహీరాబాద్‌లో టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని కిజర్ యాప్‌పైని ప్రత్యేకంగా అభినందించారు. అంత ర్జాతీయస్థాయికి ఎదిగేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయ న్నారు. బాగారెడ్డి స్టేడియాన్ని ఎంపి, ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన ధారసింగ్ ఎలెవన్ సంగారెడ్డి జట్టుకు గోల్డ్ కప్‌తో పాటు 5లక్షల 55వేల చెక్కును మాజీ మంత్రి అందించారు. రన్నర్‌గా నిలిచిన జేబి శేకాపూర్ జట్టుకు గోల్డ్ కప్‌తో పాటు 3లక్షల 33 వేల రూపాయల చెక్కును అందచేశారు. కార్యక్రమంలో ఎంపి బిబి పాటిల్, జహీరాబాద్, సంగారెడ్డి శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు, చింత ప్రభాకర్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, జమ్మూ కాశ్మీర్ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజాజ్ హుస్సేన్ డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం, మాజీ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, టోర్నమెంట్ నిర్వాహకులు కిజర్‌యాప్పై తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు భోగి, సంక్రాంతి శుకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా అయన అదివారం మాట్లాడుతూ సకల సంపద లతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి అనందంగా జరుపుకోవాలని..ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని అకాంక్షించారు. ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. పసిడిపంటలతో పరిడ విల్లాలన్నారు. ఈ భోగి పండగ అందరికి భోగా భాగ్యాలు ప్రసాదిం చాలని కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలన్నారు. సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతలు విరిసిల్లాలి అని భగవం తున్ని కోరుకున్నారు. ప్రజలందరికీ శుభం చేకూరాలని పర్వదినాన్ని అనందంగా జరుపుకోవాలన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**

**నర్సాపూర్, జనవరి 14, ప్రభాతవార్త:** ఈ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి శుభాకాంక్షలను తెలియజేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలు సిరిసంపదలతో తులతూగాలని, భోగభాగ్యాలతో, రైతులు పాడి పంటలతో విలసిల్లాలని ఆమె ఆకాం క్షించారు. అంతేగాక సంక్రాంతి పండగ మూడు రోజులుగా జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మొదటి రోజ బోగి పండగ అంటే బోగ బాగ్యాలతో విలసిల్లాలని, రెండవ రోజు సంక్రాంతి పండగ సుఖసంతోషాలతో, సిరిసంపదలు కలగాలని, మూడవ రోజు కనుమ పండగ అందరు కలిసి, మెలిసి ఆనందంగా ఉండాలన్నదే ఈ సంక్రాంతి పండగ విశేషమన్నారు. ప్రజలందరు సంక్రాంతి పండగను ఆనందంగా ఘనంగా జరుపుకొని సుఖసంతోషాలతో ఉండాలని ఎమెల్యే సునీతా లక్ష్మారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

### ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ, జెడ్పీటీసీ

**శివ్వంపేట, జనవరి1 4 ప్రభాతవార్త:** సంప్రదాయబద్ధంగా ప్రజా నీకం ప్రతి సంవత్సరం జరుపుకునే సంక్రాంతి పర్వదినం పండుగ సందర్భంగా మండల ప్రజలకు మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తలు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. భోగి, సంక్రాంతి, కనుమ వేడుకలను ప్రజలు కనుల పండుగగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ప్రజలం దరూ ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. కులమతా లకు అతీతంగా ఈ పండుగను అందరూ జరుపుకోవడం శుభపరిణామమని వారు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి వ్యక్తి పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు హరికృష్ణ, మహేష్‌గుప్త ప్రకటించారు.

### మన సంస్కృతిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్**

**మెదక్ అర్బన్, జనవరి 14 ప్రభాతవార్త:** మన సంస్కృతిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మెదక్ పట్టణంలో కైట్ ఫెస్టివల్‌ను బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**గజ్వేల్, జనవరి 14 (ప్రభాతవార్త):**

పద్మశాలి యువజన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు తలకొ క్కుల దుర్గాప్రసాద్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు స్వర్గం రాజేశం, సీనియర్ అడ్వకేట్ కాళీప్రసాద్, సూరం లింగం, గుండు లక్ష్మణ్, గాడిపల్లి పెంటయ్య, యువజన సంఘం కార్యవర్గ సభ్యులు గుండు మల్లేశం, గుండు చంద్రశేఖర్, దావత్ సతీష్‌కు మార్, బొల్లి సదానందం, దేవసాని వాసు, సబ్బని చంద్రమౌళి, మెరుగు శ్రీనివాస్, ఏడెల్లి మహేందర్, శేర్ల నర్సింలు, దేవసాని హనుమాన్‌దాస్, ఏడెల్లి విష్ణువర్ధన్, చెప్యాల నరసింహరాజు, నల్ల శివకుమార్, ఇప్పలపల్లి రవి, దార కృష్ణ, దార రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజనోత్సవ వేడుకలకు తారా బృందం

**సంగారెడ్డి టౌన్, జనవరి 14, ప్రభాతవార్త:**

మహారాష్ట్రలోని నాసిక్‌లో కేంద్ర ప్రభుత్వ యువజననయవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నిర్వ హించే జాతీయ యువజనోత్సవ శిబిరాల్లో సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాలకు చెందిన 11 మంది వలంటీర్లు పాల్గొంటున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్నప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం యువతలో జాతీయ సమైఖ్యత, సహకార యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యువజనోత్సవాల్లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కె.పవన్.గౌడ్ నృత్యంలో ఎంపిక కాగా, స్టోరీ రైటింగ్‌లో బి.అరుణ్‌కుమార్, సోలో నృత్యంలో కె.శ్వేత కిరణ్మయి, కబడ్డి విభాగంలో ఎం.సింధు, వి. సంధ్యారాణి, సమ్రీన్‌షేక్, ఎస్.సంధ్యారాణి, ఎం.జ్యోతి, బి.మంజుల, బి.శిరీష ప్రాతినిధ్యం వహిస్తు న్నారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ఒకే ఒకే కళాశాల నుంచి జాతీయ యువజనోత్సవానికి 11మంది ఎంపిక కావడం ఉమ్మడి జిల్లాలోని ప్రథమ మారు అని ఆనందం వ్యక్తం చేశారు.

### మోహినిపుర వెంకటేశ్వరస్వామి ఆలయంలో...

**సిద్దిపేట రూరల్, జనవరి 14, ప్రభాతవార్త :**

సిద్దిపేట పట్టణం మోహినిపూర శ్రీ వేంకటేశ్వర స్వామి అలయంలోని జ్ఞాన మందిరంలో గోదాదేవి రంగనాథుల ఉత్సవ విగ్రహాలను అందంగా అలంక రించి ఆదివారం వేదమంత్రోచ్చాణల మధ్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈవో విశ్వనాథ్‌శర్మ, చైర్మన్ నగేష్‌విష్ణు, అర్చకులు వెంకటచార్యులు, కృష్ణమాచార్యులు, రఘునాథ చార్యులు నర్సింహచార్యులు, శేషచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డు సమస్య అంతేనా...?

- సగం సగం రోడ్డుతో వాహనదారులు సతమతం
- మున్సిపల్ పట్టించుకోదు... ప్రజల అవస్థలు తీర్చాదు
- 2 నెలల నుంచి ఈ రోడ్డును పట్టించుకోని కాంట్రాక్టర్
- కమిషనర్‌కు చెప్పిన చీమ కుట్టినటైనా లేదయ్యే
- ఎమ్మెల్యే గారు మీరైనా పట్టించుకోండి అంటున్న కాలనీ వాసులు



కంకరతో వదిలేసిన రహదారి

**షాద్‌నగర్, జనవరి 2, (ప్రభాతవార్త) :** అసలు షాద్ నగర్ మున్సిపాల్‌లో పాలక వర్గం, అధికారులు ఉన్నా రా లేరా... ఉంటే రెండు నెలలు గడుస్తున్న ఈ రోడు ను ఇలాగే వదిలేస్తారా అంటూ పలువురు కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పాల క వర్గం, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఈ రహ దారి నిలుస్తుంది... నిధులు మంజురు అయిన పనులు జరగవు... ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చం దంగా మారింది మున్సిపాల్ తీరు. సాక్షాత్ మున్సిపల్ కమీషనర్‌కే ఈ విషయం విన్నవించిన నేటికి సీసీ రోడ్డుగా మారడం లేదంటే అర్థం చేసుకోవచ్చు మున్సి పల్ పనితీరు ఏవిధంగా ఉందో... అసలు విషయం లోకి వెళితే... షాద్‌నగర్ పట్టణంలోని 8వ వార్డు అయిన ఆర్టీసీ కాలనీలోని మసీద్ రోడ్డులో గల మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా మార్చడానికి నిధులు మంజూరు అవ్వడంతో గత రెండు నెలల క్రితం రహదారి మొత్తం చదును చేసి కంకర పరిచారు. ఇక అంతే అప్పటి నుం చి నేటి వరకు అలానే వదిలేశారు. దీంతో కాలనీ వాసు లు నానా ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు సహితం ఈ రహదారిలో వెళ్లాలంటే నరకయాతన పడుతున్నారు. కనీసం మున్సిపాల్ పాలక వర్గం, అధికారులు ఇటు వైపు చూడటం మానేశారు. ఎవరు ఇబ్బందులు పడ్డా మాకు అవసరం లేదన్నట్లు వ్యవహస్తున్నట్లుంది. దీంతో చేసేది లేక ఈ రోడ్డుకు అనుసందానంగా ఉన్న రహదారుల వద్ద వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో కొంత మంది స్వయాన అక్కడ మరమ్మతు పనులు చేపట్టి కంకర చదును చేసి వాహనాలు వెళ్లే విధంగా మార్గం చేసుకుంటున్నారు. ఈ విషమై ఈనెల 04న మున్సిపల్ కమీషనర్‌కు, స్థానిక కౌన్సిలర్‌కు తెలియజేసిన ఇప్పటి వరకు ఎలాం టి చర్యలు చేపట్టకపోవడం విడ్డురంగా ఉంది. సంబంధిత కాంట్రాక్టర్ నిమ్మకు నిరేత్తినట్లు వ్యవ హరిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నట్లు అని పలువురు కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు.

**ఎమ్మెల్యే గారు మీరైనా పట్టించుకోండి**

షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 8వవార్డులో గల మసీదు ముందు నుంచి వేయాల్సిన సీసీ రోడ్డును గత రెండు నెలలుగా కంకర పరిచి వదిలివేయడంతో ప్రజ లు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ దారిలో వెళ్లాలంటే నరకప్రాయంగా మారింది. చిన్నారులు సహితం కింద పడి దెబ్బలు తగిలించుకుంటున్నారని పలువురు కాలనీ వాసులు బాధ వ్యక్తం చేశారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు తెలియజేసిన ఎలాంటి చర్యలు చేపట్టలేకపోయారు. ఇక ఎమ్మెల్యే గారు మీరైనా స్పందించి ఈ రహదారిని బాగు చేయిం చాలని పలువురు కాలనీ వాసులు కోరుతున్నారు.

# వైభవంగా గోదాదేవి కళ్యాణ మహోత్సహం

**-శ్రీవారికి సేవలు చేయడం అదృష్టంగా భావించాలి**

**-వైభవంగా ముగిసిన ధనుర్మాస పూజలు**

**-తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు బాలాజీ**

**కొడంగల్, జనవరి 14ప్రభాతవార్త**

శ్రీమహలక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో సేవలు చేయడంతో జన్మ ధన్యం అవుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు బాలాజీ అన్నారు. ధనుర్మాస సూజలను పురస్కరించుకొని ఆదివారం స్థానిక శ్రీమహలక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన గోదాదేవి కళ్యాణ మహోత్సవానికి హజరై ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతు గోదా దేవి కళ్యాణ మహోత్సవం ప్రతి ఏటా శ్రీమహలక్ష్మీ వెంకటేశ్వర దేవాలయంలో భక్తుల కొలహలం మద్య నిర్వహించడం ఈప్రాంత ప్రజలు అదృష్టంగా భావించా లన్నారు. అనంతరం గోదాదేవి కళ్యాణ మహోత్సవం విశిష్టతను వివరిస్తు వెళ్ళిపుత్తూర్ పట్టణానికి చెందిన విష్ణుచిత్తుడు అనే పరమ భాగవతోత్తముడికి తులసి వనమున అదేలనిజగా లభించి దినదిన అభివృద్ధి చెందుతు విష్ణుచిత్తుడు రంగనా ధుడికి పుష్పమాల కైంకర్యమునకు స్వలాభం కలిగిన వాడని తెలిపారు. యుక్త వయస్సులో గోదాదేవి తండ్రి సిద్దపరిచిన పుష్పమాలను తాను ధరించి చూసి తిరిగి తీసి కైంకర్యమునకు పంపుతు ఉండేది. ఈక్రమంలో ఓ రోజు పుష్పమాలికలో గోదాదేవి తలవెంట్రుక కన్పించడంతో భయపడి వేరొక మాలికను విష్ణుచిత్తుడు స్వామి వారికి సమర్పించినట్లు వివరించారు. దీంతో స్వామి దానిని స్వీకరించకపో వడంతో అర్చక వేళల్లో గోదాదేవి ధరించిన మాలనే ప్రేమపాత్రమున సమర్పించాలని సూచిం చినట్లు తెలిపారు. నాటి నుంచి 30 రోజుల పాటు అమ్మవారు తాను ధరించిన తిరుప్పావై పాటలను గానం చేసి బోగి రోజున స్వామితో కళ్యాణ బోగంతో లీనమై నట్లు పేర్కొన్నారు. వీరికి ప్రతి చిహ్నంగా ప్రతి వైష్ణవ ఆలయాల్లో బోగి రోజున గోదాదేవి కళ్యాణ మహోత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని బాలాజీ తెలిపారు. అంతకుముందు ఆలయంలో నెలరోజుల పాటు కొనసాగిన ధనుర్మాస పూజలు ఆదివారంతో వైభవంగా ముగిశాయి. గోదాదేవి కళ్యాణ మహోత్సవానికి కొడంగల్ పరిసర గ్రామాలతో పాటు రంగారెడ్డి, కర్నాటక రాష్ట్రాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీనివాసుడి కృపకు పాత్రులైయ్యారు. టిటిడి మాదిగానే బాలా జీ, రామస్వామి, ధరూరి శ్రీనివాస్, ఓంప్రకాష్, వెంకటరమణ, కిట్టుస్వామి తదితరుల అద్వర్యంలో కళ్యాణమహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, వెంకటరత్నం, ప్రశాంత్, కట్కం శివకుమార్‌గుప్తలతో పాటు భక్తులు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.



గోదాదేవి కళ్యాణం జరిపిస్తున్న టిటిడి అర్చకులు బాలాజీ, కళ్యాణ మహోత్సవానికి హజరైన భక్తులు






మున్సిపల్ కార్మికునికి స్వీట్లు తినిపిస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

## సామాజిక వైద్యులు మున్సిపల్ కార్మికులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

వైద్యులు రోగాలు వచ్చిన తర్వాత చికిత్స అందిస్తే.. మున్సిపల్ కార్మికులు రోగాలురాకుండా కాపడుతున్న సామాజిక వైద్యులు అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేటజిల్లా కేంద్రం లోని క్యాంపు కార్యాలయంలో అదివారం స్వచ్ఛ సర్వేక్షన్‌లో దక్షిణ భారతదేశంలోనే సిద్దిపేటకు క్లిన్ సిటీ అవార్డువచ్చిన సందర్భంగా మున్సిపల్ కార్మికు లను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ క్లీనెస్ట్ సిటీ ఆఫ్ తెలంగాణ అండ్ సౌత్ ఇండి యాగా సిద్దిపేటకు అవార్డు రావడం చెత్త సేకరణలో సమర్థవంతంగా విధులు నిర్వహించడం మనందరికీ గర్వకారణమన్నారు. శుద్దిపేట స్పూర్తి నిరంతరం కొనసాగాలన్నారు. ఈ అవార్డు సిద్దిపేట ప్రజలకు అంకితంచేస్తున్నామని..ప్రజల భాగస్వామ్యం లేనిదే అనుకున్న లక్ష్యం నెరవేరడం సాధ్యం కాదన్నారు. సిద్దిపేటను మున్సిపల్ కార్మికులు స్వంతి ఇంటిగా భావించి, శుద్దిపేటగా నిలబెట్టారని తెలిపారు. ప్రజల ప్రాణాలు కాపాడుతున్న సఫాయి అన్నా మీకు సలాం.. మున్సిపల్ అధికారులు, సిబ్బందికి చేతులెత్తి మొక్కు తున్నానని పేర్కొన్నారు. ప్రజల్లో మార్పు రావడం వెనుక అధికారులు, ప్రజాప్రతినిధుల కృషి ఉందని అభినందనలు తెలిపారు. సిద్దిపేట స్వచ్ఛత.. పరి శుభ్రత.. పచ్చదనం..సిద్దిపేట నేడు శుద్దిపేటగా మారిందన్నారు. పారిశుధ్య కార్మికుల కష్టం నేడు సిద్దిపేట పరిశుభ్ర పట్టంగా మారిందన్నారు. అవార్డు రావడంలో ప్రజల భాగస్వామ్యం ఒకవైపు.. ప్రజా ప్రతినిధుల చొరవ మరోవైపు..కార్మికుల కష్టం ఎంతో ఉందన్నారు. 22 జాతీయ అవార్డులు సాధించిన ఘనత సిద్దిపేటకే దక్కిందన్నారు. దేశంలోనే పరి శుభ్రమైన పట్టణం ఏది అంటే తెలంగాణలో ఉన్న సిద్దిపేట అని గర్వంగా చెప్పుకునే స్థాయికి చేరాల న్నారు. 2023లో దేశంలో 4416 మున్సిపాలిటీ లలో 9వ స్థానంలో హైదారాబాద్ నిలిస్తే..మన దక్షిణ భారతదేశంలో సిద్దిపేట ఫస్ట్ నిలిచిందన్నారు. అవార్డు వస్తే రాష్ట్ర ప్రభుత్వం తరుపున అభినందన ట్వీట్, ప్రెస్ నోట్ కూడా నోచుకోలేని దుస్థితిఉ ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కమిషనర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల

**పాపన్నపేట, జనవరి 14, ప్రభాతవార్త:**

ఏడుపాలయ వనదుర్గ భవాని మాత ఆలయంలో ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. సంక్రాంతి పర్వదినాలను పురష్కరించుకుని వరుసగా సెలవులు ఉండటంతో ఆదివారం సదూర ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిట లాడాయి. ఆలయా నికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడి బియ్యం నింపి అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువ జామున ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలు, రంగు రంగు పూలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఆలయ ఇఒ మోహన్‌రెడ్డిలు ఆలయ సిబ్బందితో కలిసి తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థివ శర్మ, నాగరాజు శర్మ, మురళి శర్మ, రాజశేఖర్ శర్మలు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తన సిబ్బందితో ప్రత్యేక నిఘా నిర్వహించారు.

## చెక్‌పవర్ రద్దుపై కోర్టు స్టే

**పాపన్నపేట, జనవరి 14,ప్రభాతవార్త:**

మండలంలోని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ జగన్నాథం చెక్ పవర్‌ను రద్దు చేస్తూ జిల్లా కలెక్టర్ ఈ నెల 6వ తేదీన ఉత్తర్వులు జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. కాగా సర్పంచ్ హైకోర్టును ఆశ్రయించగా చెక్‌పవర్ రద్దుపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీచేసింది. ఉప సర్పంచ్ అంజలి రాజకీయంగా లబ్ధిపొందేందుకు తన ప్రతిష్టను దిగజార్చేందుకు అధికారు లను తప్పుదోవ పట్టిస్తూ నిబంధన లకు విరుద్దంగా వ్యవహారించి చెక్ పవర్‌ను రద్దు చేయించారని సర్పంచ్ హోకోర్టులో విన్నవించుకోగా కోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంద ర్భంగా సర్పంచ్ జగన్నాథం ఆదివారం మాట్లాడుతూ విధులను విస్మరించడంతో ఉప సర్పంచ్‌ను గ్రామ సభ్యుల తీర్మానం మేరకు ఉప సర్పంచ్ పదవి నుంచి తొలగించారని గుర్తు చేశారు.

## కమనీయం.. గోదాదేవి కళ్యాణం

**మెదక్ అర్బన్, జనవరి 14 ప్రభాతవార్త:**

ధనుర్మాసం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీ గోదా రంగనాథుల కళ్యాణోత్సవాన్ని ఆదివారం కనుల పండుగలా నిర్వ హించారు. ఆలయ ప్రధాన అర్చకులు భాష్యం మధుసూదనచార్యుల వేదమంత్రాల నడుమ వైభవంగా జరిగిన కళ్యాణానికి భక్తులు పెద్దసంఖ్య లో తరలివచ్చారు. దాంతో గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. కళ్యాణం సంద ర్భంగా భక్తులు ఆలపించిన కీర్తనలు అలరించాయి. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్ ఆర్‌కే.శ్రీనులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, నందిని శ్రీను, బద్రినాథ్, పురుషోత్తం, సకిలం శ్రీనివాస్, నగరం మల్లేశం, దేవేందర్‌రెడ్డి, బాల్‌రాజ్, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతలు వితరణ

**బషీరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** శ్రీరామ జన్మభూమి అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను బషీరాబాద్ మండల పరిధిలోని కంసాన్‌పల్లి(బి) గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ శ్రీరామ నామం జపిస్తూ అక్షింతలు, కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

### ఫాంహౌజ్‌లో వ్యవసాయంపై దృష్టి సారించిన కెసిఆర్

**ములుగు, జనవరి 14 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎర్రవల్లిలోని తన ఫాంహౌజ్‌లో వ్యవసాయంపై దృష్టి సారించారు. ఆదివారం ములుగు మండల పరిధిలోని వంటిమామిడిలో ఉన్న ఫర్టిలైజర్ దుకాణ యజమాని బాపురెడ్డికి ఫోన్ చేసి ఫాంహౌజ్‌లో పండిస్తున్న పంటలకు కావాల్సిన ఎరువులకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసు కున్నారు. పంటలకు ఉపయోగపడే ఎరువులను ఫాంహౌజ్‌కు పంపించాలని బాపురెడ్డిని కోరారు. ఈ సందర్భంగా బాపురెడ్డి కెసిఆర్ ఆరోగ్యం ఎలా ఉందని అడుగగా ప్రస్తుతం ఆరోగ్యం బాగానే ఉందని, మరో పది పదిహేను రోజుల్లో ఫాంహౌజ్‌కు వచ్చి అందరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కెసిఆర్ త్వరగా కోలుకొని మళ్ళీ ప్రజాక్షేత్రంలోకి రావాలని నేతలు ఆకాంక్షిస్తున్నారు.

## గాలిపటం ఎగురవేస్తూ విద్యుత్‌షాక్ గురై యువకుడి మృతి

**జోగిపేట, జనవరి 14, ప్రభాతవార్త:** గాలిపటం ఎగురవేస్తూ ప్రమా దానికిగురై ఓ యువకుడు మృతిచెందిన సంఘటన జోగిపేటలో ఆదివా రం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరా లు ఇలా ఉన్నాయి. సంక్రాంతిని పురస్కరించుకొని జోగిపేటలోని మామ ఇంటికి వచ్చిన సుబ్రహ్మణ్యం(35) పిల్లలతో కలిసి బంగ్లాపైన గాలిపటాలు ఎగురవేశారు. ఈ క్రమంలో కరెంటు తీగలకు పడ్డ గాలిపటాన్ని తీసేందుకు ప్రయ త్నించగా విద్యు త్‌షాక్ తగిలి బంగ్లాపై నుంచి కిందపడ్డాడు. దీంతో గాయపడి అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. అతడి భార్య చాముండేశ్వరిదేవి ఫిర్యాదుమేరకు కేసున మోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ అరుణ్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

### గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కొండపాక, జనవరి 14, ప్రభాతవార్త :** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండపాక శివారులో రాజీవ్ రహదారిపై మెదక్ ఇంజనీరింగ్ కళశాల సమీపంలో జరిగింది. కుకు నూరుపల్లి పోలీసులు తెలిపిన వివరాలు. ఆదివారం ఉదయం దాదాపు 6 గంటల సమయంలో సిద్దిపేటకు చెందిన ఉప్పల మెంకటేశం (60)ను గుర్తు తెలియని వాహనం ఢీకొని రోడ్డుపైననే నుజ్జు నుజ్జయి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు మతిస్థిమితంలేక గత కొద్ది రోజుల నుండి తిరుగుతున్నడని వివరించారు. శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపినట్లు వారు తెలిపారు. మృతుని భార్య ఉప్పల వనజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపటినట్లు తెలిపారు. మృత దేహన్ని పోస్టుమార్టం కోసం సిద్దిపేట అసుపత్రికి తరలించారు.

### ట్రాన్స్‌జెండర్ హత్య కేసులో మరో ముగ్గురి అరెస్ట్

**సిద్దిపేట రూరల్, జనవరి 14, ప్రభాతవార్త :** ట్రాన్స్‌జెండర్ హత్య కేసులో మరో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. గత డిసెంబర్ 11న ట్రాన్స్‌జెండర్ వెంకటేష్ అలియాస్ రోజాకు బీర్ తాగించి నిద్రిస్తున్న సమమంలో దిండుతో ముఖంపై ఒత్తి ఊపిరాడకుండా చేసి చంపినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్న క్రమంలో వెంకటేష్ అలియాస్ రోజాది హత్య కేసని తెలిందన్నారు. వెంకటేష్ అలియాస్ రోజా హత్యకు సుపారి ఇచ్చిన వేదశ్రీతో పాటు హత్యకు సహకరించిన ఇప్పల శేఖర్, రమేష్‌లను కొద్ది రోజుల క్రితం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. అలాగే హత్య కేసులో పరారిలో ఉన్న మరో ముగ్గురు నిందితులు పైతారి రమేష్, కంద్కుల సాయివంశీ, నరేందర్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## గంగమ్మ గుడిలో చోరీ

**బంగారు, వెండి ఆభరణాలు, నగదును దోచుకెళ్లిన దుండగులు**

**కొల్చారం, జనవరి14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంసానిపల్లి గ్రామ శివారులోని చెరువుకట్ట సమీపంలో ముదిరాజ్‌లు నిర్మించిన గంగమ్మ గుడిలో దొంగలు హల్‌చల్ చేశారు. శనివారం రాత్రి గంగమ్మ గుడి తాళాలు పగులగొట్టి అమ్మవారి విగ్రహంపై ఉన్న విలువైన బంగారు ఆభరణాలతో పాటు హుండీని పగులగొట్టి నగదును ఎత్తుకెళ్లారు. దాదాపుగా లక్ష రూపాయల నగదు, అమ్మవారి బంగారు రెండు ముక్కు పుడకలు, వెండి కండ్లను దొంగలు ఎత్తుకెళ్లారు. కొల్చారం ఎస్ఐ మహమ్మద్‌గౌస్ సంఘ టన స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నామని, త్వరలోనే దొంగలను పట్టుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ నేత, సొసైటీ డైరెక్టర్, ముదిరాజ్ సంఘం నాయకులు రమేష్ మాట్లాడుతూ గంగమ్మ గుడి తాళాలను పగులగొట్టి అమ్మవారి బంగారు రెండు ముక్కు పుడకలు, వెండి ఆభరణాలు, హుండీని పగులగొట్టి నగదును దుండగులు ఎత్తుకెళ్లారని అన్నారు. పోలీసులు అమ్మవారి సొత్తును రికవరీ చేసి దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు.

## కొండపోచమ్మ అమ్మవారికి సదర్ పటం

**జగదేవ్‌పూర్, జనవరి 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్‌లో వెలసిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారికి ఆదివారం సదర్ పటం వేశారు. ఇందులో భాగంగా బైండ్ల వారు రంగురంగుల ముగ్గులతో ఆకర్షణీయంగా సదర్ పటంను వేయగా డప్పుచప్పుళ్ళు, బైండ్ల వారి జమడిక మోతలతో భారతివ్వగా శివసత్తులు పూనకాలతో సదర్ పటంలో నృత్యాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సన్నివేశాన్ని చూడడానికి పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారి ఆశీస్సు లు పొందారు. ఈ సందర్భంగా ఈఓ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కొండపోచమ్మ అమ్మవారి ఉత్సవాల ప్రారంభానికి ముందు భోగి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం అమ్మవారికి ఆనవాయితీగా సదర్ పటం వేయడం జరుగుతుందని అన్నారు. అంతకు ముందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ నియోజకవర్గ మాజీఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి రాగా ఆలయ పూజారులు, సిబ్బంది పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గర్నెపల్లి రజిత రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు న్యాలమడుగు హనుమంతరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వంటేరు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, కనకయ్య, హరిబాబు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



నర్సారెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న పూజారులు, కొండపోచమ్మ అమ్మవారికి వేసిన సదర్ పటం